




19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు 10





# ఆర్ఎంసి ప్లాంట్

- 'సీఎల్‌యూ' లేకుండానే పెరిఅర్బన్ జోన్‌లో ఏర్పాటు
- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కీర్తిరెడ్డి అభ్యర్థన

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 19): నింబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్న అక్రమ రెడ్‌మిక్స్ ప్లాంట్ ఏర్పాటును అడ్డుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినా యదేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నారని, ఇది ప్రజల ఆరోగ్యాలను హరిస్తుందని నందిగామ మండలం చంద్రాయణ గూడలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ రెవెన్యూ శివారులో గల చంద్రాయణగూడ గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 1435 లో ప్రభుత్వ నిబందనల ను తుంగలో తొక్కి అక్రమంగా ఆర్ఎంసి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రాయణగూడ గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 1431లో 6 ఎకరాల 26 గుంటల భూమిలో చల్లా కీర్తిరెడ్డికి సంబందించిన వ్యవసాయ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రానికి కూతవేటు దూరంలో ఉన్న సర్వే నెంబరు 1435 లో సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద మిగతా 2లో

# ఒకే ఒక్కడు..!






- షాబాద్‌లో చక్రం తిప్పిన యువనేత పట్నం అవినాశ్‌రెడ్డి
- పంచాయతీ పోరులో 'చేయి'ని దాటేసిన కారు, 23 పంచాయతీలు కైవసం
- మండలంలో హస్తంకు దడ పుట్టిస్తున్న గులాబినేత
- పార్టీ కోసం కష్టపడు.. నీకు మంచి భవిష్యత్ ఉందంటున్న కేటీఆర్
- గుళాబి గుబాళింపుతో అంబరానంటుతున్న ప్రజల సంబురం

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19) : చేవెళ్ల రెవెన్యూ డివిజన్‌లో పంచాయతీ పోరు హోరాహోరీగా సాగింది. రెండో విడతలో షాబాద్ మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ ఖంగు తినిపించింది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల హోరు..జోరు కొనసాగింది. అధికార పార్టీ సర్వశక్తులు ఒడ్డినా పెద్ద సంఖ్యలో గ్రామ సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుంది. గుళాబి గుబాళింపుతో శ్రేణుల్లో సంతోషం నిండింది. అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతు దారుల గెలుపుతో ప్రజల సంబురం అంబరానంటింది. గెలిచిన అభ్యర్థుల అనుచరులు, కుటుంబ మిగతా 2లో

# బీసీలదే హవా..!




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19) : బీసీల్లో రాజకీయ చైతన్యం వెల్లువిరిస్తోంది. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. రంగా రెడ్డి జిల్లాలో మూడు విడతల్లో జరిగిన పంచాయతీ పోరులో బీసీ అభ్యర్థులు తమ సత్తా చాటారు. జనరల్ స్థానాల్లో కూడా రెడ్డి సామాజిక వర్గాలతో గట్టి పోటీ ఇచ్చారు. జీపీ ఎన్నికల్లో గెలుపోట ములను శాసించే సత్తా ఉందని మిగతా 2లో

- జనరల్ స్థానాల్లో సత్తా చాటిన బీసీలు, పురుషులకు దీటుగా మహిళలు
- మాడ్గుల మండలంలో జనరల్ స్థానాల్లో ఇద్దరు బీసీ అభ్యర్థులు ఏకగ్రీవం
- ఆమనగల్లు మండలంలో బీసీలకు అన్యాయం, రిజర్వేషన్‌లోఒక్క స్థానం కూడా దక్కని వైనం

# హైదరాబాద్ ఓట్లతో... మారుతున్న పల్లె రాజకీయం

- స్థానికంగా లేకున్నా గ్రామ సర్పంచ్ స్థానాన్ని నిర్ణయిస్తున్న వైనం...
- రిజర్వేషన్ ఏదైనా నేటి సమాజంలో కూడా అగ్రవర్ణ నిర్ణయమే కీలకం...
- గెలుపోటములు నిర్ణయిస్తున్న స్థానికేతరులు...

**యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** యాచారం మండల కేంద్రంలోని మూడవ విడత ఎన్నికలు, ఫలితల్లో భాగంగా మేజర్ గ్రామ పంచాయతీల్లో స్థానికేతరుల ఓట్లు కీలకంగా మారి గెలుపోటములు నిర్ణయించబడ్డాయి. ఎస్సీ రిజిర్వేషన్ స్థానాల్లో అగ్రవర్ణ పార్టీ, అగ్రుల మాట చెల్లుబాటు అయ్యే సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందరు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని యువత పలువరు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ... అన్ని రంగాల్లో ముందుకు పోతున్న నేటి సమాజం, పల్లె రాజకీయాల్లో మార్పు తీసుకురాలేక పోతుంది అని ఆవేదన చెందారు. చదువు, మంచి, చెడులు ఆలోచన శక్తి ఉన్న లీడర్లు కాకుండా, వ్యక్తి ఎలాంటి వాడైనా సరే పెద్ద మనుషులు చెప్పారనో, కులం వాడనో, మద్యం, డబ్బులు ఇస్తున్నాడని, ప్రలోభాలు సృష్టించిన వారికి ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. ఇలాంటి వారు గెలిచాక గ్రామ అభివృద్ధి జరుగుతుందా లేదా పెద్ద మనుషుల మిగతా 2లో



# బీసీలదే హవా..!

**మొదటిపేజీ తరువాయి...**

నిరూపించారు. ప్రస్తుతం జిల్లాలో బీసీల జోష్ కొనసాగుతోంది. రాజ్యాధికారం దిశగా నయా ట్రెండ్ కొనసాగుతోంది. జిల్లాలో మొత్తం 525 గ్రామ పంచాయతీ స్థానాలు ఉండగా అందులో 198 స్థానాల్లో బీసీలు విజయం సాధించారు. 106 జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. పురుషులతో సమానంగా మహిళా స్థానాల్లో పోటీ చేయడమే కష్టంగా మారే ఈ రోజుల్లో ఏకంగా రెండు స్థానాలు ఏకగ్రీవమయ్యారు. కొందుర్గు మండలం లక్ష్మీదేవునిపల్లిలో మంచాల అనూషన ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నిక కాగా పాత ఆగిర్యాల నాగం యాదయ్య ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అలాగే తంగళ్లపల్లిలో జి. చందన, టేకులపల్లిలో పత్తి శ్రీశైలం జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం

మూడు విడతల్లో జరిగిన ఎన్నికల వివరాలు

| విడత | జీపీలు | ఏకగ్రీవం | ఎన్నికలు జరిగినవి | మొత్తం ఓట్లు ఓట్లు | పోలైన ఓట్లు ఓట్లు | శాతం |
|---|---|---|---|---|---|---|
| ఫేజ్-1 | 174 | 06 | 168 | 2,11,544 | 1,87,850 | 88.67 |
| ఫేజ్-2 | 178 | 13 | 165 | 2,27,883 | 1,94,375 | 85.03 |
| ఫేజ్-3 | 173 | 10 | 163 | 2,93,852 | 2,53,371 | 86.22 |

జిల్లాలోమొత్తం జీపీలు : 525
జనరల్ స్థానాల్లో గెలిచిన బీసీలు : 106
బీసీలు గెలిచిన జనరల్ స్థానాలు : 198

అభ్యర్థులు కూడా పంచాయతీ పోరులో జనరల్ స్థానాల్లో సర్పంచ్ స్థానాలకు కైవసం చేసుకున్నారు. మాడ్గుల మండలంలోని నర్సాయపల్లి, సుద్దపల్లి, అంతంపేటలో బీసీ అభ్యర్థులు సత్తా చాటారు. కొందుర్గు మండలంలో 4 స్థానాలు బీసీలకు కేటాయించారు. జనరల్ సాధించారు. కందుకూరు మండలంలోని కటికపల్లి సరపచ్‌గా మేకం భాగ్యలక్ష్మి, కందుకూరులో సరికొండ పాడు, పులిమామిడిలో ఎంబడి మల్లేష్, దాసర్లపల్లిలో టేకుమల్ల బాల్‌రాజ్, మాధాపూర్‌లో బూర మాధురి దిలీప్, చిప్పలపల్లిలో సుమోని లలిత కుమార్, కొలనుగూడలో గొరికెల బీరప్ప జనరల స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. మహేశ్వరం మండలంలో అమీర్‌పేట్ సర్పంచ్‌గా పోతుల మల్లమ్మ, చేవెళ్ల మండలంలోని గొల్లగూడ, ఈర్లపల్లి, రావులపల్లి, సింగప్పగూడ, మీర్జాగూడ, తంగేడపల్లిలో బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చి విజయం సాధించారు. సిరిగిరపూర్‌లో దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్, హబీబుల్లాగూడలో ఆలూరి జగదీష్, మహేశ్వరంలో మునగపాటి నవీన్ విజయం సాధించారు. శంషాబాద్ మండలంలోని పెద్దతూప్రలో అంకం సుమలత, పెద్దషాపూర్ సర్పంచ్‌గా దేవరంపల్లి సునీత, సుల్తాన్‌పల్లి సర్పంచ్‌గా ఎల్గని ప్రభాకర్‌గౌడ్ విజయం సాధించారు. అలాగే పాల్మాకుల సర్పంచ్‌గా కటికూరి కోటేశ్వర్‌గౌడ్, కవ్వగూడ సర్పంచ్‌గా కుక్కల ఇందిరమ్మ, మదనపల్లి సర్పంచ్‌గా క్రిష్ణమోని మౌనిక జనలర్ స్థానాల్లో సత్తా చాటారు. ఫరూక్‌నగర్ మండలంలోని ఎలికట్టలో నవకిరిని నరసింహ ముదిరాజ్, చించోడులో శ్రీనివాస్ ముదిరాజ్, మొగలిగిద్దలో కృష్ణ, కమ్మదనం లో లతా కిరణ్‌గౌడ్, కాశీరెడ్డిగూడలో మల్లేష్, చింతగూడలో నరేష్, రాయికల్‌లో జ్యోతి శ్రీనివాస్, ఎల్లంపల్లిలో సుజాత, కొండన్నగూడలో అనరాధ, రంగపల్లిలో కృష్ణవేణి విజయం సాధించారు. మంచాల మండలంలోని తిప్పాయిగూడలో జెనిగే హంస, చెన్నారెడ్డిగలో పగడాల గెలుపొందారు. యాచారం మండలంలో ఆరు మంది అభ్యర్థులు జనరల్ స్థానాలో బీసీలు అభ్యర్థులు విజయం సాధించారు. ఆమనగల్లు మండలంలో బీసీలకు అన్యాయం జరిగింది. కనీసం ఒక్క స్థానం బీసీలకు కేటాయింపు జరగలేదు. కానీ.. జనరల్ స్థానమైన సింగపంల్లి గ్రామ పంచాయతీ స్థానంలో బీసీ అభ్యర్థి సత్యనారాయణ విజయం సాధించారు. ఇబ్రహీంపట్నంతో పాటు ఇతర మండలాల్లో బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల్లో విజయకేతనం ఎగరవేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంసి ప్లాంట్



ఆర్ఎంసి ప్లాంటు కోసం ఏర్పాటు చేసిన మిషనరీ

**మొదటిపేజీ తరువాయి...**




మీడియాతో మాట్లాడుతున్న చల్లా కీర్తి రెడ్డి

కొంత భూమిని లీజ్‌కు తీసుకుని కొందరు అక్రమంగా రెడిమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కీర్తిరెడ్డి మీడియాతో వివరించారు. ఈ విషయమై ఇప్పటికే పోల్యూషన్ క ంట్రోల్ బోర్డు అధికారుతో పాటు స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినా నేటికి ఆర్ఎంసి ప్లాంట్ పనులు నిలిపివేయకుండా సదరు నిర్వాహకులు యదేచ్ఛగా తమ పనులు తాము చేసుకుంటూ పోతున్నా అధికారులు నోరు మెదపక పోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. తమ వ్యవ సాయ క్షేత్రంతో పాటుగా రెడ్‌మిక్స్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్న సర్వేనెంబరుకు సంబందించిన భూములన్నీ పెరీ అర్బన్ జోన్‌లో ఉన్నాయని, అంతేకాదు పక్కనే పురవిదా పేరుతో పెద్ద వెంచర్ ఏర్పాటు అయిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. హెచ్ఎండిఏ నుండి సీఎల్‌యు (చేంజ్ ల్యాండ్ యూజ్) అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటి పరిశ్రమల ద్వారా వాయు, దూళి కాలుష్యం ఏర్పడి ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఈ నెల 16 న నందిగామ తహశీల్దార్‌తో పాటుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రెడ్‌మిక్స్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా భూగర్భ జలాలతో పాటుగా వ్యవసాయానికి అడ్డుగా మారుతుందన్నారు. గ్రామానికి చేరువలో ఇలాంటి హానికారిక పరిశ్రమలు ఉండరాదన్నారు. వెంటనే రెడ్‌మిక్స్ ప్లాంట్ ఏర్పాటును విరమించుకుని ఎత్తివేయాలని లేకుంటే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అదేవిదంగా అక్రమాలపై చర్యలకు వెనుకంజ వేస్తున్న అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కేవలం వ్యవసాయ భూమిని నాలాగా మార్చి ఓ కంపనీ పేరుపై ఫర్మ్ తెరచి అక్రమాలు చేస్తామంటే చూస్తూ ఊరుకోబోయేది లేదని హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా ఈ ఆర్ఎంసి ప్లాంట్ వ్యవహారంలో అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కాని విషయం. ఇప్పటికైనా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

# ఒకే ఒక్కడు..!





**మొదటిపేజీ తరువాయి...**

సభ్యులు, గ్రామస్తులతో ఆనందహేలతో గ్రామీణం కళకళలాండింది. షాబాద్ మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు 23 పంచాయతీలు కైవసం చేసుకున్నారు. ఈ మండలంలో అధికార కాంగ్రెస్‌కు 17 పంచాయతీలు దక్కాయి. బీజేపీ ఒక్క పంచాయతీతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ మండలంలో యువ నేత పట్నం అవినాష్‌రెడ్డి ఒక్కరే చక్రం తిప్పారు. నియోజకవర్గంలో పార్టీలో పెద్ద దిక్కుగా ఉన్నారు. అన్ని తానై వ్యవహరిస్తున్నాడు. అభ్యర్థుల ఎంపిక మొదలు వారిని గెలిపించుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. పంచాయతీ ఎన్నికలంటే డబ్బు, మద్యం ప్రవాహం కొనసాగుతోంది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న అభ్యర్థులకు అండగా నిలిచి వారి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపటికి కూడా బీఆర్ఎస్ పార్టీని కాపాడుకుంటున్నాడు. పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. బలమైన శక్తిగా ఎదుగుతున్నాడు. 2009లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన అవినాష్‌రెడ్డి షాబాద్ ఎంపీపీపీ, పీఏసీఎస్ చైర్మన్, జడ్పీటీసీగా కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారు. యువ నేతకు బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని పటిష్టంచేస్తూ ముందకు తీసుకెళుతున్న అవినాష్‌కు అధిష్టానంలో మంచి గుర్తింపు లభించింది. మండలంలో గెలుపొందిన సర్పంచ్‌లతో అవినాష్ కేటీఆర్‌ను కలిసిన నేపథ్యంలో... మంచిగా కష్టపడు నీకు మంచి భవిష్యత్ ఉందంటూ కేటీఆర్ స్పష్టం చేశారు.

# నోముల ఉపసర్పంచ్ వాయిదా!

### కోరం లేకపోవడంతో ఆగిన ఉపసర్పంచ్ పదవి




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు , వార్డు సభ్యులు సంబరాల్లో తేలుతుండగా మండలంలోని నోముల గ్రామ సర్పంచ్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి బత్తుల శృతి గెలుపొందగా, పది వార్డులో కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 4, బిజెపి 1, ఇతరులు 1 గెలుపొందడంతో విజయం సాధించిన వార్డు సభ్యుల్లో సర్పంచ్ ప్యానల్ లో కోరం లేకపోవడంతో వార్డు సభ్యులు ససేమిరా అనడంతో నోముల గ్రామ ఉపసర్పంచ్ పదవి వాయిదా పడిందని అధికారులు తెలియజేశారు.

## హైదరాబాద్ ఓట్లతో...
# మారుతున్న పల్లె రాజకీయం

**మొదటిపేజీ తరువాయి...**

హావ కొనసాగుతుందా అని ప్రశ్నిస్తున్నారు. కులం బాగు కోసం, పార్టీ ప్రయోజనం కోసం చెప్పు చేతల్లో నడిచే నాయకులు గ్రామ అభివృద్ధిలో పాలుపంచు కొకనే నేడు గ్రామాలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు వారి కోసం, వారి గ్రామ సమస్య పరిష్కారం తెలిపే నాయకున్ని ఎన్నుకునే సమయంలో, హైదరాబాద్ లో, ఇతర ప్రాంతల్లో గ్రామానికి ఎటువంటి సంబంధం లేని వారు,గ్రామ సమస్య పై అవగాహన లేని వారు ఓట్ల రోజు మాత్రం వచ్చి గ్రామ ప్రజలు అనుకున్న నాయకున్ని మార్చుతున్నారు, గెలుపోటములు నిర్ణయిస్తున్నారు అని ఆవేదనతో విమర్శించారు. పల్లె లు దేశానికి పట్టు కొమ్మలు అంటారు, ఇప్పటికి గ్రామాల్లో పూర్వం ఎలా అయితే అగ్రవర్ణ ఆధిపత్యంతో పరిపాలన జరిగినట్లే నేడు జరుగుతుంది, ఇలా ఉంటే గ్రామ అభివృద్ధి శూన్యం అంటున్నారు. పల్లె పట్టు కొమ్మలు పట్టు తప్పి పోయే లోపు యువతరం మేలుకోవాలని,ఇక ముందైనా ఆలోచించి అడుగులు వేయాలని, భవిష్యత్ తరాలకు మార్గం చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ భర్త పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

- మాటు వేసి దాడి చేసిన దుండగులు
- రాత్రి 12 గంటలకు ఇంటి వద్దనే దాడి
- దాడికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని మండల కేంద్రంలో ధర్నా
- సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన డి.ఎస్.పి





సంగయ్య ఫోటో

తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగయ్య

**కోటపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** నూతనంగా గెలిచిన సర్పంచ్ భర్త పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన కోటపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎందుకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గత నాలుగు రోజుల క్రిందట జరిగిన పంచాయతీ పోరులో గెలుపొందిన కోట్ పల్లి పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బసమ్మ భర్త సంగయ్య గెలుపొందారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి హైదరాబాదులో చికిత్స పొందుతుండగా కోటిపల్లి నుండి సంగయ్య తదితరులతో కలిసి ఆసుపత్రిలో ఉన్న వ్యక్తిని పరామర్శించి తిరిగి రాత్రి 11 గంటలకు కోటిపల్లికి చేరుకున్నారు. ఎప్పటినుండో మాట వేసిన గుర్తు తెలియని వ్యక్తులు హైదరాబాదు నుండి సంగయ్య రాకను చూసి రాత్రి 11 గంటలకు ఇంటికి వెళ్లి గ్రామంలో ఇంటికి సమీపంలో వెనక నుండి వచ్చి కర్రలతో దాడి చేస్తుండగా కాలనీలో కొంతమంది గమనించి బయటికి వచ్చి చూడగా కాలనీవాసుల రావణ గుర్తించిన గుర్తు తెలియని వ్యక్తులు సంఘయ్యను వదిలేసి వెళ్ళిపోయారు. అప్పటికే సంఘయ్యను దారుణంగా కొట్టడంతో అపస్మార్క స్థితిలో పడి ఉన్నాడు. గమనించిన కాలనీవాసులో రాహుటిన వికారాబాద్ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమంగా ఉందని 48 గంటల వరకు ఏమి చెప్పలేమని డాక్టర్లు వెల్లడించినట్లు సమాచారం. ఈ విషయమై శుక్రవారం ఉదయం సంగయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తూ కొట్ పల్లి మండల కేంద్రంలో ధర్నాకు దిగారు. ఓ సర్పంచ్ని ఇలా దారుణంగా కొట్టడం కోట్పల్లిలో రాయలసీమ ఫ్యాక్షన్ నిజంగా మారిందని గతంలో కూడా ఎన్నో దాడులు జరిగిన పోలీసులు పట్టుకోవడంలో విఫలమయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి వెనుక ఎవరు ఉన్న వెంటనే గుర్తించి మున్ముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ప్రజలు పోలీసులను కోరారు. సంఘటన జరిగిన రాత్రి 12 గంటల నుండి దారూర్ సిఐ రఘురాములు పర్యవేక్షించారు. ధర్నాకు దిగిన ప్రజలు ససేమిరా అనడంతో శుక్రవారం 12 గంటలకు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి ధర్నా



చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఈ సంఘటనకు ఎవరైనా కారకులో త్వరలోనే తేలుస్తామని వారిని చట్టపరంగా శిక్షించి ఇక ముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తామని వారికి హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు.

**= చికిత్స పొందుతున్న సంగయ్యను పరామర్శించిన మహేందర్ రెడ్డి హైదరాబాద్**

యశోద ఆసుపత్రిలో గాయాలతో చికిత్స పొందుతున్న సంఘయ్యను తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పనమర్శించి సంగయ్య కు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.

**దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : అనిల్**

గురువారం రాత్రి కోటపల్లిలో సంగయ్యపై జరిగిన తీవ్ర దాడిని టిఆర్ఎస్ పార్టీ తరఫున ఖండిస్తున్నట్లు కోట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో కక్షసాయదింపు చర్య అనిపిస్తుందని, ఈ దాడిలో ఎవరు ఉన్నారనేది పోలీసులు పరిశీలించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారంలో ఉన్న సర్పంచ్కే ఈరోజు అన్యాయం జరుగుతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన మండిపాటు వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థపై అనుమానం రాకముందే దుండగులను పట్టుకొని ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## జడ్పీ కార్యాలయ భవన నిర్మాణ
# పనులు నాణ్యతతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- జడ్పీ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిషత్ భవన నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో సుధీర్తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ సమావేశ మందిరం, చైర్మన్, సీఈఓ ఛాంబర్ లతోపాటు వివిధ సదుపాయాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. జెడ్పి ఆవరణలో ఆహ్లాదంగా ఉండే విధంగా పచ్చదనం కలిగి ఉండేలా చెట్లను నాటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్ ఉన్నారు.





# విపత్తు నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- వరదలు, పరిశ్రమల ప్రమాదాలపై ఈనెల 22న మాక్ ఎక్సర్సైజ్విజయవంతం చేయాలి: సీఎస్ రామకృష్ణారావు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,19):** ఏదైనా విపత్తు సంభవించినప్పుడు ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పారిశ్రామిక ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా సమీక్షించారు.?ఎన్డీఎంఏ డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావులతో కలిసి సీఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ.. వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలతో పాటు వివిధ రకాల విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులకు పూర్తి అవగాహన అవసరమని ఉద్ఘాటించారు.

**సమన్వయం ముఖ్యం:**

వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రిలీఫ్ క్యాంపులలో మౌలిక వసతులను కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.?వైద్య సేవలు: వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ఏటా మాక్ ఎక్సర్సైజ్:**







విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారులు, పోలీస్, వైద్య, పౌరసరఫరాల వంటి కీలక శాఖలు సమన్వయంతో పనిచేయడం కోసం ప్రతి ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**అప్రమత్తంగా ఎస్డీఆర్ఎఫ్, పోలీస్ బృందాలు**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా (లోకల్ బాడీస్), విజయేందర్ రెడ్డి (రెవెన్యూ), డిఆర్ఓ హరిప్రియ సహా ఇతర జిల్లా అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు. విపత్తు నిర్వహణ సమయంలో జిల్లాలోని ఎస్డీఆర్ఎఫ్ తో పాటు పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉంటున్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సైతం అవసరమైన సహాయక చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎఫ్ఓ వెంకన్న, ఉప్పల్ ఎమ్మార్వో ఫూల్ సింగ్ చౌహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సి ఉమాగౌరి, ఆర్టిఏఓ ఉప్పల్ వి ఉమా, జిఎం డిఐసి వినయ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

- మహేశ్వరం బిజెపి ఇంచార్జీ అందెల శ్రీరాములు
- ఆగపల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మహేశ్వరం బిజెపి ఇంచార్జీ అందెల శ్రీరాములు అన్నారు. మండలంలోని ఆగపల్లి గ్రామంలో బిజెపి పార్టీ బలపరచగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను గురువారం తన కార్యాలయంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ఆగపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలకు వివరించాలన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామపంచాయతీలను నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, ఉచిత రేషన్, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధీ హామీ పథకం, వీదీ దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్వహిస్తారని వివరించారు. ఈ విషయాలను గ్రామంలోని ప్రజలకు తెలియజేయాలని వారికి సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదే సత్తాను కొనసాగించి బిజెపి పార్టీ అత్యధిక స్థానాలను గెలిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకుమల్ల ఉమా యాదయ్య, ఉపసర్పంచ్ యాట రమేష్, వార్డు సభ్యులు చిట్టిబాబు, బద్దుల మహేందర్, అందెల ఐలయ్య యాదవ్, గంధంగూడెం వెంకటేష్, అశ్వాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

- నోముల 1వ వార్డు మెంబర్ దండేట్కర్ దుర్గేష్
- ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : దండేట్కర్ విజయ్




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** మండలంలోని నోముల గ్రామ 1వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, వార్డు మెంబర్ దండేట్కర్ దుర్గేష్ అన్నారు. శుక్రవారం ఆయన సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని చెప్పారు. 1వ వార్డు మెంబర్‌గా విజయం సాధించిన దుర్గేష్‌కు బిజేవైఎం మండల నాయకులు దండేట్కర్ విజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**భట్టు అనురాధకిషన్‌రెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసి మాజీ చైర్మన్, ఆమనగల్లు మాజీ జడ్పిటిసి, డిసిసి అధికార ప్రతినిధి, మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు**



కొల్కులపల్లి సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న మాజీ జడ్పిటిసి, డిసిసి అధికార ప్రతినిధి



భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న పల్గుతాండ నూతన సర్పంచ్

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19):** మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండో పర్యాయం ఎన్నికైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధకిషన్‌రెడ్డిని శుక్రవారం ఉమ్మడి ఆమనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీత, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్కులపల్లిలో వారు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, నూతన సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలో 33 గ్రామపంచాయతిలలో 26 జి.పిలు కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్‌లు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గంలో మాడ్గుల మండలం కాంగ్రెస్‌కు కంచుకోట అని నిరూపించేందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. అదే విధంగా మండల పరిధిలోని పల్గుతాండ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బాణావత్ పద్మ మహేందర్‌నాయక్, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన మేరావత్ జ్యోతిరవినాయక్, వార్డుసభ్యులు పంతులునాయక్, స్వప్నశ్రీనునాయక్, రవీందర్‌నాయక్, జగన్‌నాయక్, ఆదివాసి కాంగ్రెస్ ఎస్టీసెల్ చైర్మన్ కిషన్‌సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయేందర్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# భార్య సర్పంచ్.. భర్త వార్డు మెంబర్‌గా ఎన్నిక




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఆంబోత్ తండా లో భార్య సర్పంచ్‌గా, భర్త వార్డు మెంబర్‌గా గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన ఆంబోత్ రాణి 211 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, 5వ వార్డు సభ్యుడిగా పోటీ చేసిన ఆమె భర్త శ్రీనివాస్ నాయక్ 39 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఒకే పంచాయతీ కార్యవర్గంలో భార్య సర్పంచ్, భర్త వార్డు సభ్యుడిగా ఉండడంతో సర్వత్రా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఒకే ఇంట్లో భార్య భర్తలు గెలుపొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంబరాల్లో మునిగిపోయారు. గ్రామానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సూర్య మేజర్ న్యూస్‌తో తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్**

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19)ః** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి ఆసుపత్రిలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మన ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శుభ్రమైన ఇల్లు, పరిశుభ్రమైన పరిసరాలు ఇదే స్వచ్ఛమైన భారతదేశం అని, ప్రతి ఇంటిలో పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగులు బాగుంటారన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హారిక, అనిల్, ప్రశాంత్, వివేకానంద, రంజిత్, అఖిల్, భరత్, అక్షిత, అక్షయ, అనుశ్రీ తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతా...

**పుల్చర్లకుంటతండ గ్రామ సర్పంచ్ విస్లావత్ రాజు నాయక్**



**ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19 ) :** పుల్చర్లకుంటతండ గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతా అని గ్రామ సర్పంచ్ విస్లావత్ రాజు నాయక్ అన్నారు. మండల పరిదిలోని గిరిజన గ్రామ పంచాయతీలల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ విజయం సాధించిందని, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు తదితరులు అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల ఆశీస్సులు పొందినట్లు వివరించారు. కాంగ్రెస్ తోనే అనగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమని, గత ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని, కొత్త పంచాయతీలల్లో సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ల సారధ్యంలో పలెల్లు తండాలు అభివృద్ధి పథంలో పరుగులు పెడుతాయని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి సంక్షేమానికి పాటుపడతనని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని స్పష్టం చేశారు. గిరిజన గ్రామ పంచాయతీలల్లో అత్యధిక మెజార్టీ ఓట్లతో రాజు నాయక్ గెలుపొందడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు.

# గొర్రెలను ఎత్తుకెళ్లిన దుండగులు...

**గంట్లవెల్లి గ్రామ శివారులో వెలుగు చూసిన వైనం**

**ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19 ) :** మండల పరిధిలోని గంట్లవెల్లి గ్రామ శివారులో ఓ రైతుకు సంబంధించిన గొర్రెలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు ముడావత్ భాస్కర్ తన వ్యవసాయ పొలంలో ఏడు గొర్రె పోటేళ్లను పెంచుకుంటున్నాడు అని అయితే రైతు యధావిధిగా పొలంలోని షెడ్డులో గొర్రెలను ఉంచి రాత్రి ఎప్పటి లాగే ఇంచికి వచ్చేశాడు. మరునాడు తెల్లవారు జామున పొలానికి వెళ్లిన రైతు భాస్కర్ షెడ్డులో గొర్రెలు కనిపించక పోవడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. అటు ఇటు చూసిన ఎక్కడా కనిపించక పోవడంతో బోరుమన్నాడు. దసరా పండగ కోసం అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు వాటి పెంచుకుంటున్నాను అని, కానీ దొంగలు వాటిని దొంగలించారని అమ్మవారి మొక్కు కోసం పెంచిన గొర్రెలు సుమారు రెండు లక్షల రూపాయల విలువ ఉంటాయని తెలిపారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# 23న మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం

## • జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** డిసెంబర్ 23న 'మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్ లో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సొమ్ము యాజమానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బిఐ, ఐఆర్డీఐఏ, పీఎస్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవసరమైన పత్రాల పరిశీలన, ధృవీకరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకాశం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని ఆయన సూచించారు.



ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఉద్గం.ఆర్బీఐ. ఓఆర్డీ.ఇన్ వెబ్ సైట్ లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో కలెక్టరేట్ లో నిర్వహించే శిభిరంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# అభివృద్ధి సంక్షేమమే నాలక్ష్యం : ఎం రామేశ్వర్

## మర్పల్లి గ్రామ సర్పంచ్



మర్పల్లి మేజర్న్యూస్ (డిసెంబర్ 19) పేదల అభివృద్ధి,గ్రామాభివృద్ధే నాలక్ష్యమనీ మర్పల్లి గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ అన్నారు.ప్రమాన స్వీకారం కాక ముందేగ్రామంలోని 10 వ వార్డులో మంచి నీటి కటకట ఉందనీ ఎన్నికల ప్రచారంలో ఆకాలనీవాసులు తెలుపగా అప్పడే వాగ్దానం చేశారు గెలుపు కాగానే బోరు వేస్తాననీ గెలువగానేఇచ్చిన మాట ప్రకారం బోరు ను వేయించారు.ప్రజల దాహం తీర్చడంలో ముందుడగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.వాగ్దానాలు చేసే నాయకుడిని చూశాము కాని ఇచ్చిన మాట నెరవేర్చే మొదటి సర్పంచ్ను చూశామనీ మర్పల్లి గ్రామ ప్రజలు ఒకింత ఆనందం వ్యక్తం చేస్తూన్నారు.గామంలో ఎప్పుడు అందరికి అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటాననీ ఆయన అన్నారు. గారమమంలోని పొలాలలో కూడ వెళ్ళేందుకు పానాదుల రొడ్డులను బాగు చేయిస్తాననీ అన్నారు.




గ్రామంలో అర్హులై ఉండిఇందిరమ్మ ఇండ్లు రాని వారికి స్పీకర్ ప్రసాద్కుమార్ దృష్టికి తీసుకెళ్ళి ఇండ్లు మంజూరికి కృషిచేస్తాననీ ఆయన అన్నారు.గ్రామంలోని సమస్యలు వ్యక్తి గత సమస్యలలున్న నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ ఎన్నికలలో వేలనే పార్టీలనీ తర్వాత గ్రామస్తులందరు ఒకటేననీ ఆయన అన్నారు.వార్డు మెంబర్లతో,గ్రామ పెద్దలతో సమావేశం నిర్వయించి ముందుగా ఏ సమస్యలుతీర్చాలో ఆలో చించి వాటిని పరిష్కారం చేసి అనంతరం దథల వారిగా పరిష్కరిస్తాననీ ఆయన తెలిపారు.స్పకర్ ప్రసాద్కుమార్ ఆశిస్సులతో,గ్రామ పెద్దల సహాయ సాకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాననీ ఆయన అన్నారు.ముందుగా వీధి దీపాలు,మంచినీరు,పారిశుద్యం కార్యక్రమాన్ని పరిష్కరిస్తాననీ ఆయన అన్నారు.ఆకార్యక్రమంలో ఆయా వార్డు సబ్యులు పాల్గోన్నారు.

# గ్రామల అభివృద్ధికి కృషి చేయాలి

## • ప్రజలకు అందుబాటులో ఉండండి
## • మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)ః**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ యాదవ రెడ్డి,వార్డు సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచులు శక్తి వంచన లేకుండా నిరంతరం గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలకు చెక్కు పెట్టాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల పురోగతికి కృషి చేయాలని తెలిపారు.పార్టీలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. భయపడకుండా పాలన కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు తలగొద్దని సూచించారు. గ్రామాలకు రావాల్సిన నిధులను ఎవరు ఆపలేరని భరోసా కల్పించారు.2028లో



రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని భీమా వ్యక్తం చేశారు.గ్రామాల అభివృద్ధిలో అందరిని భాగస్వాములు చేయాలని అన్నారు.అనంతరం నూతన సర్పంచి యాదవ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల నమ్మకాన్ని వాము చేయకుండా గ్రామ అభివృద్ధికి విచ్చేస్తారని తెలిపారు.తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం నాయకులు నవాజ్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ విట్టలయ్య జంగయ్య బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవాలి

## • మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)ః నూతనంగా ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి సూచించారు.పట్టాదారు పాస్ పుస్తకం లేకున్నా భూమి వివరాలు, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆర్డర్ కన్ఫర్మ్ అయిన తర్వాత మరుసటి రోజే సమీప దుకాణం నుంచి ఎరువులు తీసుకోవచ్చన్నారు. 24గంటల్లో ఎరువులు తీసుకోని పక్షంలో తిరిగి స్టాక్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు ఈ యాప్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కుల్కచర్ల మండలంలో కాంగ్రెస్ మద్దతు సర్పంచులదే హవా

## • మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)ః** కుల్కచర్ల మండల వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయంప్రజల విశ్వాసానికి నిదర్శనమని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు అన్నారు. పంచాయతీ ఎన్నికల చివరి విడతలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సారథ్యంలో మండల పరిధిలోని 33గ్రామ పంచాయతీలకు గాను 26 పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ను

# మర్యాద పూర్వకంగా కలిసిన బాలగోని వెంకటేష్ గౌడ్

ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ను టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వజ్రేష్ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలవడం సంతోషంగా ఉందని చెప్పారు. పోచారం సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చారని, అదే ప్రజాభిప్రాయం రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కనిపిస్తుందన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.



సూర్య
www.suryaa.com
శనివారం
20 డిసెంబర్ 2025

### కలిసికట్టుగా పనిచేసి..

# కాస సత్యనారాయణకు పట్టంగట్టారు

- మాడ్గుల మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా గెలుపొందిన అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణ
- సౌమ్యుడిగా, మానవతావాదిగా ప్రత్యేక గుర్తింపు పొందిన సత్యనారయణ హాయంలో అప్పారెడ్డిపల్లి అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్న ధీమాలో గ్రామస్థులు





**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19):** మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతిలో గతకొన్నేండ్లుగా పోటీపోటీ రాజకీయాలు సల్పిన నేతలైన కాంగ్రెస్‌కు చెందిన మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డిలు కలిసికట్టుగా పనిచేసి ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో అప్పారెడ్డిపల్లి కాంగ్రెస్, బిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా కాస సత్యనారాయణను 326 మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించారు. ఈ సందర్భంగా అప్పారెడ్డిపల్లి నూతన సర్పంచ్ కాస సత్యనారాయణ మాట్లాడుతూ అప్పారెడ్డిపల్లి గ్రామసర్పంచ్‌గా తనను గెలిపించిన ప్రజలు, సహకరించిన మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేస్తానని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సలహాలు, సూచనలతో అప్పారెడ్డిపల్లి సమగ్రాభివృద్ధికి గ్రామపంచాయతి పాలకవర్గంతో కలిసి పనిచేస్తానని తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డుల్లో అర్హులైన నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి అవసరమైన చోట్ల అంతర్గత మురుగుకాల్వల నిర్మాణం, సిసి రోడ్లు నిర్మించి ఇబ్బందులను దూరం చేయనున్నట్లు తెలిపారు. అప్పారెడ్డిపల్లి సమగ్రాభివృద్ధికి తనతో పాటు ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఉడుతల రజితయాదయ్యగౌడ్, వార్డుసభ్యులుగా కాసోజు విష్ణువర్ధనాచారి, పల్లేటి రమేష్, ముక్కెరి శివలీల, ఉడుతల రజితయాదయ్యగౌడ్, కుర్మిద్ద సునితముత్యాలు, తోట వెంకటయ్యయాదవ్, నాగిల్ల మహబూబ్, పల్లేటి వెంకటయ్యలతో పాటు మరో ఇద్దరు సభ్యులంతా అంకితభావంతో పనిచేయనున్నట్లు సర్పంచ్ కాస సత్యనారాయణ వివరించారు.

## గ్రామంలో బెల్ట్ షాపు తొలగించాలని సైకిల్‌యాత్ర

**–తెలంగాణ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి**





**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19) :** తెలంగాణ అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించాలన్న డిమాండ్‌తో వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం నాగసాన్‌పల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యుడు ఎన్నారం యాదయ్య చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం చేవెళ్లకు చేరుకుంది. బుధవారం ఆయన తన గ్రామం నుంచి అసెంబ్లీకి సైకిల్ యాత్ర ప్రారంభించారు. చేవెళ్లలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న,పండుగల సాయన్న, దొడ్డి కొమురయ్య, ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అబ్దుల్‌గని తదితరులు యాదయ్య సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అసెంబ్లీ వరకు తన యాత్ర కొనసాగుతుందని వెల్లడించాడు.

## బోరు మోటరును ఏర్పాటు చేయించిన దాత కావలి శరత్‌కుమార్



**కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19):** కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు ఓ యువనాయకుడు ముందుకు వచ్చి తన స్వంత డబ్బులతో బోరు మోటరును ఇప్పించడంతో, కాలనీ వాసులకు తాగునీటి సమస్య తీరింది. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని 5వ వార్డులో బోరు మోటరు కాలిపోయింది. దీంతో కాలనీలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు కావలి శరత్‌కుమార్‌కు తెలుపడంతో, వెంటనే స్పందించిన శరత్ శుక్రవారం మధ్యాహ్నం కొత్త బోరు మోటరును ఇప్పించి, కాలనీలోని బోరులో ఏర్పాటు చేయించారు. అడిగిన వెంటనే కొత్త మోటరును ఇప్పంచి, తాగునీటి సమస్యను తీర్చిన యువ నాయకుడు కావలి శరత్‌కుమార్‌కు కాలనీవాసులు, మండల కేంద్ర వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నా, ప్రజలకు అందుబాటులో ఉండి, తన వంతు సహాయ సహాకారాలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రవి గౌడ్, కుమ్మరి నరేష్, భాస్కర్, శివాజీ, రాము, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**– కొందుర్గు ఎస్సై ఎల్ రవీందర్ నాయక్**



**కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19):** జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొందుర్గు ఎస్సై లావుడ్యా రవీందర్ నాయక్ కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న జాతీయ మోగా లోక్ అదాలత్ ద్వారా తొందరగా, ఇరు వైపులా సమ్మతితో కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని, రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక, కుటుంబ సమస్యలకు సంబందించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు వాహన చట్ట ఉల్లంఘన కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరి కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు వంటివి లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం రాజమార్గమని అన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందజేసిన అడ్వకేట్ సూర్యజెట్టి





**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రముఖ అడ్వకేట్ సూర్యజెట్టి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా 10వ తరగతి చ దువుతున్న 242 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మణికొండ మాజీ సర్పంచ్ యాలల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మణికొండ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, మణికొండ మాజీ వార్డు మెంబర్ రాజేశ్, నాయకులు గంగాధర్, సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు డివిజన్‌లుగా మార్చాలి



**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19):** 90 వేలకు పైగా ఓటర్లు ఉన్న మణికొండ మున్సిపల్‌ని, దాదాపు రెండు లక్షలపై చిలుకు జనాభ ఉన్న మణికొండ, నెక్నాంపూర్‌లు రెండు డివిజన్లుగా మార్చడం అన్యాయం అని కనీసం పుప్పాలగూడ, చిత్రపురిల పేర్లతో కలిపి నాలుగు డివిజన్‌లు చేయాలని స్థానిక నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం పుప్పాలగూడ పేరున ఒక డివిజన్ అయినా పెంచాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. మణికొండ పరిసర ప్రాంతాలలో అల్కాపూర్ టౌన్‌షిప్‌తో పాటు వెంకటేశ్వర కాలనీ, ఈ.వి.వి కాలనీ, పోయినార్ కాలనీ, వై.ఎస్.ఆర్ కాలనీ, గోల్కొండహిల్స్ నెక్నాంపూర్‌లో ఉన్నాయని పేరు మార్చవద్దని వినతి పత్రంలో అభిప్రాయాలు తెలిపారు.

## యూరియా కొనుగోలుకు నూతన ఒరవడి

# 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'

● రైతులకు ఇంటి నుంచే బుకింగ్ సౌకర్యం : మేడ్చల్ మల్కాజ్గిరిలో ఈ నెల 22 నుండి అమలు

● జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,19):** వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో యూరియా పంపిణీలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను పూర్తిగా తొలగించేందుకు కీలక చర్యలు తీసుకున్నారు. ఇకపై రైతులు యూరియా కొనుగోలు కోసం లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ప్రత్యేకంగా రూపొందించిన 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్' ద్వారా ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతులందరికీ ఈ సౌకర్యం ఈ నెల 22వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రైతులు ఈ 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి సులభంగా లాగిన్ అవ్వవచ్చు. అంతేకాకుండా, జిల్లాలోని రిటైలర్ల వారీగా యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకును ఎవరైనా తనిఖీ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో ఉంటుంది. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్-పట్టా/ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. బుకింగ్‌ను ధృవీకరించడానికి, మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒక ఓటిపి పంపబడుతుంది. బుకింగ్ విజయవంతమైన తర్వాత, రైతుల రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది.?యూరియా కేటాయింపులో పారదర్శకత పాటించేందుకు, మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, బుకింగ్‌లు సాగు విస్తీర్ణం ప్రకారం నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజించబడ్డాయి. ఉదాహరణకు, 1 నుండి 5 ఎకరాలకు 2 స్ప్లిట్స్ (రెండు స్ప్లిట్స్ మధ్య 15 రోజుల వ్యవధి) మరియు 20 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న వారికి 4 స్ప్లిట్స్‌లో కేటాయింపు ఉంటుంది.రైతులకు




కొనుగోలులో పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ, బుక్ చేసుకున్న యూరియాను జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుండి కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. అంతేకాకుండా, కేటాయించిన మొత్తం బుకింగ్ పరిమాణాన్ని కూడా వివిధ రిటైలర్ల నుండి పొందే సౌలభ్యం ఉంది.

**రైతులు తప్పక గమనించవలసిన అంశం:**

బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుంది. ఆ తర్వాత, గడువు ముగిసిన బుకింగ్‌లలోని స్టాక్‌ను తిరిగి సిస్టమ్‌లోకి విడుదల చేస్తారు. అలాగే, సాగు ట్యాబ్‌లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు ఉండదు. ఈ నూతన మొబైల్ యాప్‌ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ విజ్ఞప్తి చేశారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట

● ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ముప్ప రామారావు

● కార్మికులు -పేదల సంక్షేమమే లక్ష్యం: మాదిరెడ్డి నరేందర్ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 19):**

కార్మికులు, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని, దమ్మాయిగూడలో సీఐటీయూ సేవా బాట పట్టింది. జీహెచ్ఎంసీ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈసీఐఎల్ సౌత్ కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, నవోదయ సంక్షేమ వేదిక, సీఐటీయూ కీసర మండల కమిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముప్ప రామారావు మాట్లాడుతూ,... పేదలు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సీఐటీయూ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, అవసరమైన వారికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం, కంటి అద్దాలు సరసమైన ధరలకు అందించడం గొప్ప సామాజిక సేవగా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

**సేవలకు భరోసా:**

దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఐటీయూ నిర్వహిస్తున్న సేవలు పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాయన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

**బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ సెంటర్ ప్రారంభం:**

ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ బీ?బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ మెడికల్ సెంటర్‌ను ప్రారంభించారు. మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటని, దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు ఇలాంటి పరీక్షలు అత్యంత అవసరమని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఈగ రాజు ముదిరాజ్ కూడా సీఐటీయూ కార్యక్రమాలకు సహకారం అందిస్తామన్నారు.

**176 మందికి పరీక్షలు:**

ఈ వైద్య శిబిరంలో 176 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు కంటి పరీక్షలు, సాకేత్ - దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ క్లినిక్స్ డాక్టర్ నిమిలే దినేష్ దంత పరీక్షలు, నాగారం దియా స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ డాక్టర్లు చర్మ పరీక్షలు, సియాన్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ డాక్టర్లు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు, నాగారం సహస్ర హోమియో క్లినిక్ డాక్టర్ విశ్వనాథ రెడ్డి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. కమలానగర్ పీపుల్స్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ సిబ్బంది బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయగా, 11 మంది పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ వరప్రసాద్, నవోదయ సంక్షేమ వేదిక అధ్యక్షురాలు శ్రీదేవి, సీఐటీయూ కార్యదర్శి బీ. నర్సింగ్ రావు, బాధ్యులు సిహెచ్ దేవిరెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, కార్తీక, చింతకింది అశోక్, గడ్డం వెంకటేష్, మోత్కుపల్లి రాములమ్మ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బోడ యాదయ్య, గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే కుటుంబం


● మనవడికి పుట్టు వెంట్రుకలు తీయించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● అందరికీ మంచి జరుగలీ అని కోరుకున్న ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం నాడు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆయన సతీమణి ఐన అరుణ, కొడుకు శివకుమార్, కోడలు కావ్య, మనవడి తో పాటు వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన మనవడి కీ పుట్టు వెంట్రుకలు తీయించారు ఈ సందర్భంగా తాండూరు ప్రాంతం అన్నీ రంగాలలో అభివృద్ధి జరుగా లి అని, అందరికీ మంచి జరుగాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా..

● ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): తాండూరు నియోజకవర్గం యాలాల మండలం ముద్దాయి పేట్ గ్రామంలో భక్తుల కొంగు బంగారంగా కొలువుదీరిన జగన్మాత రేణుక ఎల్లమ్మ తల్లి తిరుణాల్ జాతర సందర్భిం చిన తెలంగాణ శాసనమండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రత్యే క పూజలు,మంగళ హారతుల తో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మహేందర్ రెడ్డి. అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలతో కలిసి బోనం ఎత్తిన మహేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా కృషి చేశానని, అలాగే ప్రస్తుతం కూడా దేవాలయం అభివృద్ధికి తన వంతుగా నిధులు ఇచ్చి భక్తుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని మహేందర్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బాబన్న

● వడ్డే అక్కమ్మ కూతురు సరితకు చెవ్వు ఆపరేషన్ చేయించి మానవత్వం చాటిన సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి(బాబన్న)



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్19): తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ మైన వడ్డే అక్కమ్మ ,అంజి కూతురు సరిత పుట్టుకతో చెవిటి మూగ కుటుంబ సభ్యులకు ఆర్థిక స్తోమత లేక సరితకు ఆస్పత్రిలో చూపించలేక పోయారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ్ముడు సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి( బాబన్న) తన సొంత ఖర్చులతో సరితకు హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చెవుల ఆపరేషన్ చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# రామస్వామి దేవాలయం మాజీ చేర్మెన్ హన్మంత్ రావు దేశ్ ముఖ్ మృతి



● పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

● హన్మంత్ రావు దేశ్ ముఖ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజకీయ ప్రముఖ నాయకులు

**యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)**: మండలం జుంటుపల్లి రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు దేశ్ ముఖ్ (గోపి దొర) మృతి తీరని లోటు అని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి అన్నారు.హన్మంత్ రావు తెల్లవారుజామున మృతి నేపథ్యంలో ఆయన జుంటుపల్లి గ్రామనికి వెళ్లి ఆయన భౌతిక దేహంపైపూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి హన్మంత్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హన్మంత్ రావు పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, జుంటుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవాణిరమేష్ గౌడ్, మాజీ సర్పంచులు రాఘవేంద్రరావు,వెంకట్ రెడ్డి నాయకులు పార్థసారథి రావు, రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,సొసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి వైస్ చేర్మెన్ వడ్డే రాములు తదితరులు ఉన్నారు.



# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్

● కలెక్టర్ ప్రతీక్ జైన్







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)**: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నథాధికారుల తొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు.రాష్ట్రంలోని సుమారు 10 జిల్లాల లో భారీ వర్షాల కారణంగా వరద పరిస్థితి దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉండే వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకలను నిషేధించడం, ఎస్.డీ. ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, లైఫ్ బోట్స్, లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందని అన్నారు. 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం నితీశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

● కొడంగల్‌లో ర్యాలీ, అధికారులకు వినతి




ఎస్సైకు వినతి పత్రం అందిస్తున్న ముస్లింలు, మైనారిటీ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 19)**: ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ లాగిన బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ముస్లింలు, మైనారిటీ నాయకులు డిమాండ్ చేశారు. సీఎం నితీశ్‌కుమార్ ప్రవర్తనను నిరసిస్తూ శుక్రవారం కొడంగల్ పట్టణంలోని మక్కామస్జిద్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీవీ.సత్యనారాయణకు, తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాట్నాలో వైద్యులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఓ ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ లాగడం ఎంత వరకు సమంజసం అన్నారు. వెంటనే సీఎం నితీశ్‌కుమార్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్, హాఫీజ్ అబ్దుల్ కరీం అష్రఫీ, ఎస్ఎం.గౌసన్, హాఫీజ్ షేక్ ఆదిల్, అఫ్రోజ్‌ఖాన్, ఖాసీమ్ అలీ, అబ్దుల్ ఖాదర్, ఛోటేమీయా, జియావుద్దీన్, షాకీర్ ఖాద్రి, షేక్ రుమాన్, అర్షద్ అలీ ఖాద్రి, సర్తాజ్ హుసేన్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

# విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి : కాంతమ్మ



**శామీర్ పేట, మేజర్ న్యూస్(డిసెంబర్19)** విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని కాంతమ్మ అన్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగ్గన్ గూడలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 3వ స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ క్రీడా పోటీలు మూడు రోజులపా టు జరగనున్నాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 12 మైనార్టీ స్కూల్ నుండి 900 మంది విద్యా ర్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆక ట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కె ట్ కమిటీ చైర్మన్ నర్సిములు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, క్రీడా అధికారి సోమే శ్వర్, మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, పాల్గొన్నారు.

# రామానుజన్ జయంతి



- నేడే మండల స్థాయిలో గణిత ప్రతిభ పరీక్ష
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పోటీ
- డిసెంబర్ 30న జిల్లా స్థాయి – జనవరి 4న రాష్ట్ర స్థాయిః గణిత ఫోరం
- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పి. రాజు వెల్లడి

**కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)ః** ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు (డిసెంబర్ 20న) జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్లు శుక్రవారం జిల్లా అధ్యక్షుడు పంబల్ల రాజు తెలిపారు.నేడు అన్ని మండల కేంద్రాలలో నిర్వహించే ఈ మండల స్థాయి ప్రతిభ పరీక్షల్లో ప్రతి పాఠశాల నుంచి మీడియం వారీగా ముగ్గురు విద్యార్థులు చొప్పున పాల్గొనవలసి ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఈ నెల 30వ తేదీన మల్కాజ్గిరి బాయ్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షకు పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. తెలుగు మీడియం నుంచి ముగ్గురు, ఆంగ్ల మాధ్యమం నుంచి ముగ్గురు చొప్పున మొత్తం ఆరుగురిని ఎంపిక చేసి, వారిని జనవరి 4వ తేదీన నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షకు పంపనున్నట్లు రాజు వివరించారు.జిల్లాలోని ప్రతి గణిత ఉపాధ్యాయులు దీనిని తమ బాధ్యతగా భావించి, తమ పాఠశాలలోని విద్యార్థులలో గణితం పట్ల ఉండే భయాన్ని తొలగించడానికి, వారిని ప్రోత్సహించ డానికి విధిగా ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనేటట్లు చూడాలని గణిత ఫోరం మేడ్చల్ జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షుడు పంబల్ల రాజు కోరారు.

# మెడిసిటీ వైద్యుల నిర్లక్ష్యం

- ఆపరేషన్ మధ్యలో వదిలేయడంతో మహిళ ఆరోగ్య పరిస్థితి విషమం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 19):** మేడ్చల్ జిల్లా, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో గల మెడిసిటీ ఆసుపత్రిలో చోటుచేసుకున్న వైద్యుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ గ్రామానికి చెందిన పుష్పలత అనే మహిళ హెర్నియా సమస్యకు చికిత్స నిమిత్తం ఈ ఆసుపత్రిలో చేరారు. పూర్తి పరీక్షలు నిర్వహించిన అనంతరం, ఆమెకు సర్జరీ చేయాలని వైద్యులు నిర్ణయించారు.

**పరికరాలు లేవంటూ షాకింగ్ ప్రకటన:**

శస్త్రచికిత్స ప్రక్రియను ప్రారంభించిన కొద్దిసేపటికే వైద్యులు ఆపరేషన్‌ను హఠాత్తుగా నిలిపివేశారు. తమ వద్ద సర్జరీని పూర్తి చేయడానికి అవసరమైన వైద్య పరికరాలు, సాంకేతిక సౌకర్యాలు లేవని చెబుతూ, బాధితురాలిని వెంటనే వేరే ఆసుపత్రికి తరలించాలని వారు కుటుంబ సభ్యులకు సూచించారు. కీలకమైన ఆపరేషన్ మధ్యలో నిలిచిపోవడం వల్ల పుష్పలత ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.

**ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన:**

?సరైన సౌకర్యాలు లేనప్పుడు అత్యవసర శస్త్రచికిత్సను ప్రారంభించడం వైద్యుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని బాధితురాలి బంధువులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో మెడిసిటీ ఆసుపత్రి వద్దకు చేరుకున్న వారు.. వైద్యులపై, ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు.

# అర్చకుల జోలికి వస్తే ఊరుకోం

- అర్చక పురోహిత సంఘం హెచ్చరిక
- యంనంపేట్ శ్రీరంగనాథ, వెంకటేశ్వర ఆలయ పాలకమండలి చర్యలపై ఆగ్రహం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :**

యంనంపేట్ శ్రీ రంగనాథ, వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుల ప్రవర్తన అర్చకుల గౌరవం దెబ్బతింటుందని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు శ్రీనివాస చార్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ పోచారం సర్కిల్ పరిధి యంనంపేటే శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈఓ, ఆలయ అర్చకులు, క్లర్క్‌పై దుష్ప్రచారం చేస్తూ ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా పాలక మండలి ప్రవర్తిస్తోందని విమర్శించారు. అర్చకుల పనుల్లో జోక్యం చేసుకునే చర్యలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అర్చకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు. అర్చక పురోహిత సంఘం తీవ్రంగా పోరాటానికి సిద్ధంగా ఉంది అని హెచ్చరించారు. పాలక మండలి సభ్యులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆలయ అభివృద్ధిని అడ్డుకోవడం, దేవాదాయ శాఖ అధికారులను ఇబ్బందులకు గురిచేయడం విచారకరమని చెప్పారు. ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు జోక్యం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. త్వరలో దేవాదాయ శాఖ కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం నాయకులు గంగు సత్యం, రవీంద్ర శర్మ, మంగేష్ శర్మ, శ్రీకాంత్, కృష్ణమాచార్యులు, పవన్ శర్మ, గోపి, కరణం వినోద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. స్వర్ణకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం ఎచ్ఓ స్వర్ణకుమారి

**వికారాబాద్ మేజర్ న్యూస్(డిసెంబర్ 19)ః**

పాఠశాల విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. స్వర్ణకుమారి తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) కార్యక్రమం గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లా పరిధిలో 10 ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీముల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించనున్నారు. ఒక్కొక్క మొబైల్ హెల్త్ టీంలో ఇద్దరు వైద్యులు, ఒక ఫార్మసిస్ట్, ఒక ఎ ఎన్ఎమ్ ఉంటారు. ఈ హెల్త్ టీం వారి పరిధిలోని అన్ని పాఠశాలలోని విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆర్ బి ఎస్ కే బృందము ఆరోగ్య సమస్యలకు వెంటనే వారి పరిధిలో చికిత్స అందించి, ఏవైనా శారీరక లోపాలు గుర్తించినట్లయితే డిఈఐసి కు రిఫర్ చేస్తారు. అక్కడ అవసరమైతే శారీరక లోపాలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఆర్.బి స్ కె అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పాఠశాలను సందర్శించినప్పుడు స్క్రీనింగ్ పరీక్షల అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయు ని సంతకం రిజిస్టర్ లో తీసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం అధికారి ని డాక్టర్ వరలక్ష్మి మరియు T@SI సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ ఎంటర్‌ప్రైజెస్ దుకాణంలో

# చెలరేగిన మంటలు

దట్టమైన పొగలు అలముకోవడంతో స్తంభించిన ట్రాఫిక్



చుట్టుపక్కల దుకాణాలకు వ్యాపించకుండా అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని మోండా మార్కెట్‌లో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ఇక్కడి శ్రీరామ ఎంటర్‌ప్రైజెస్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. మోండా మార్కెట్ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో, అగ్ని ప్రమాదం జరిగి దట్టమైన పొగలు వ్యాపించడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. మంటలు చుట్టుపక్కల దుకాణాలకు వ్యాపించకుండా నిరోధించారు. అగ్ని ప్రమాదం సంభవించిన దుకాణంలో ప్లాస్టిక్ వస్తువులు అధికంగా ఉండటంతో ప్రమాద తీవ్రత పెరిగిందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

## ఇంధన సంరక్షణపై అవగాహన





**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)**: జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలలో భాగంగా జి. నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ ఆద్వర్యంలో డిసెంబర్ 14 నుండి 19వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు ఇందన సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, విద్యుత్ ఆదా ప్రాముఖ్యత, భవిష్యత్తు తరాలకు ఎలా అవసరం లాంటి విషయాలపై కో ఆర్డినేటర్ రమణారెడ్డి, గౌతమిలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా మొబైల్ యాప్ పై రైతులకు అవగాహన ఆమనగల్లు ఏడిఏ శోభారాణి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమనగల్లు ఏ డి ఏ శోభారాణి చెప్పారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న ఈ యాప్ పై అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. రైతులు ఈ యాప్ ను గూగుల్ పే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె చెప్పారు.మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసికొనుటకు రైతులు తమ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా లాగిన్ కావాలని, లాగిన్ అయిన రైతులు తమ జిల్లాను ఎంపిక చేయగానే జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య కనిపిస్తుందని చెప్పారు. అనంతరం రైతు పట్టాదారు పాసుబుక్ నెంబర్, విస్తీర్ణం, సాగు పంట విస్తీర్ణం ఎకరాల వివరాలు ఎంటర్ చేస్తే సాగును బట్టి వారికి అవసరమయ్యే యూరియా యాప్ లో కనిపిస్తుందని ఆమె వివరించారు. అవసరమైన యూరియ బస్తాలను పది రోజులలో ఒకటి నుండి నాలుగు దశల్లో వేసే వివరాలు ఈ యాప్ లో కనిపిస్తాయని చెప్పారు. పాసుబుక్ లేని కౌలు రైతులు పట్టా పాస్ బుక్ స్థానంలో ఆధార్ సెలెక్ట్ చేసుకుని ఎంటర్ చేసి ఓటిపి కన్ఫామ్ చేసిన తర్వాత పట్టాదారుని వివరాలు, మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి యూరియా బస్తాల పొందవచ్చునని ఆమె తెలిపారు. డీలర్లు వారి మొబైల్ నెంబర్ల కు లాగిన్ అయిన రైతుల వివరాలను రోజు వారిగా తెలుసుకొని స్టాక్ వివరాలను నింపి యూరియాను అందజేయాలని ఆమె సూచించారు.

## నూతన సర్పంచులను సన్మానించిన రేవంత్ రెడ్డి సోదరుని కుమారుడు శివారెడ్డి



**షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** షాబాద్ మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుని కుమారుడు ఎనుముల శివారెడ్డి,రాఘవరెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎనుముల శివారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు బలమైన నమ్మకం ఏర్పడిందని, గెలిచిన అభ్యర్థులందరూ గ్రామాల అభివృద్ధిలో అహర్నిశలు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ సర్పంచ్ పామెన నర్సింలు, సీతారాంపూర్ సర్పంచ్ పావని చెన్నయ్య, అంతారం సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఆస్పలిగూడా సర్పంచ్ శివలీల, షాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, చల్లా సంతోష్ రెడ్డి, యాదయ్య, రాజు, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వినాయక హిల్స్ ఫేజ్-1లో అధికారుల పర్యటన

- **డ్రైనేజీ, రోడ్ల సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం**
- **డిప్యూటీ కమిషనర్ సరస్వతి హామీ**

**బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని అల్మాస్ గూడ(జిహెచ్ఎంసి%-%57) డివిజన్, వినాయక హిల్స్ ఫేజ్-1లో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, ఏ ఈ హరీష్, శానిటేషన్ అధికారి యాదగిరి శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, శానిటేషన్‌కు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన



డిప్యూటీ కమిషనర్ సరస్వతి, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు సహా అన్ని అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అలాగే శానిటేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచనలు చేశారు. కాలనీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమస్యలపై కాలనీ వాసులు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి, కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపినందుకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై సత్వర స్పందన, అధికారులతో సమన్వయం చేసి పరిష్కార మార్గం చూపిన రాఘవేంద్ర రెడ్డి సేవలను కాలనీ వాసులు అభినందించారు. వినాయక హిల్స్ ఫేజ్%-%1లో త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తయ్యి కాలనీకి శాశ్వత పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు కలిగించారని స్థానికులు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- **చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**
- **శంకర్‌పల్లిలో రెండు ఎక్స్ప్రెస్ ట్రైన్‌ల నిలుపుదల**
- **ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో కేంద్ర మంత్రి ఆదేశం**



**శంకర్‌పల్లి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 219) :** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం రోజున శంకరపల్లిలోని లెవెంటిల రెస్టారెంట్లో బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రోడ్లు, స్మశాన వాటికలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధి కోసం ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. శంకర్పల్లిలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో ప్రయాణికుల సౌకర్యార్థం రెండు ఎక్స్ప్రెస్ ట్రైన్లు ఆపడానికి కేంద్ర రైల్వే మంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రాయచూర్-పర్బని ఎక్స్ప్రెస్, హైదరాబాద్ - విజయపురి ఎక్స్ప్రెస్ ట్రైన్లు శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ఇప్పటినుంచి ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అన్నారు. శంకర్పల్లి రైల్వే స్టేషన్ ఆధునికరణ, ఫతేపూర్ అండర్ బ్రిడ్జి, కొండకల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి, రావులపల్లి వద్ద అండర్ బ్రిడ్జ్ నిర్మాణాలకు అనుమతులు రానున్నాయని అన్నారు. రాబోవు రోజుల్లో శంకర్పల్లిలో ఎంఎంటిఎస్ రైలు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికి శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ త్రాగునీటి కోసం అమృత్ స్కీం కింద 32 కోట్ల 43 లక్షలు మంజూరయ్య అని, అందులో 60% కేంద్ర ప్రభుత్వం నిధులే అని అన్నారు. మున్సిపాలిటీ కాకుండా మండల అభివృద్ధి కోసం కూడా బిజెపి పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య అనర్హత పిటిషన్ ను స్పీకర్ కొట్టి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కూడా గతంలో చాలా అవకాశాలు జరిగాయని, బిజెపి పార్టీ దీనిపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షులు దయాకర్, మండల శాఖ పార్టీ అధ్యక్షులు లీలావతి బయానంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామ్మోహన్, విఠోబా, పాండురంగం,పండిత్ రావు, వెంకటేష్, సురేష్, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ స్ఫూర్తి జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీలు




**బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) :** రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం అండ్(2025-26) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్ఫూర్తి, ప్రదర్శన నిర్మాణాత్మక పోటీల్లో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ %-% గుర్రంగూడ బ్రాంచ్) మరో ఘన విజయం సాధించింది.ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. జయశ్రీ, సైన్స్ ఉపాధ్యాయుడు డి. శివకుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన “స్మార్ట్ క్రాడిల్ బేబీ మానిటరింగ్ సిస్టం” మోడల్ నెక్స్ట్ లెవెల్‌కు సెలెక్ట్ కావడం విశేషం, శిశువుల భద్రత, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులకు తక్షణ సమాచారం అందించేలా రూపొందించిన ఈ స్మార్ట్ క్రాడిల్నే టి సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండటంతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. అభినందనలు తెలిపిన స్కూల్ యాజమాన్యం.. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ గౌడ్, విద్యార్థి డి. జయశ్రీని, ఉపాధ్యాయుడు డి. శివకుమార్‌ను ఘనంగా అభినందించారు.అలాగే స్కూల్ ప్రిన్సిపల్ పి. శివాని విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఒ)పి. సుశీంద్ర రావ్, చేతుల మీదుగా ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డుల తదుపరి లెవెల్ పోటీలు జనవరి నెలలో కామారెడ్డి జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సృజనాత్మక ఆలోచనతో, సామాజిక అవసరాన్ని గుర్తించి రూపొందించిన ఈ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని విద్యావర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

## మృతురాలి కుటుంబానికి ఆర్కపల్లి నూతన సర్పంచ్ ఆర్థిక సహాయం



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19):** మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన బొమ్మోజు తారకమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం అర్ధరాత్రి మృతిచెందారు. ఈమేరకు ఆర్కపల్లి గ్రామపంచాయతి 3వ వార్డుసభ్యురాలుగా ఎంపికైన మొగిల్ల ప్రేమలతబిక్కన్ ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ నూతన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్, నూతన వార్డుసభ్యులతో కలిసి తారకమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను ఓదార్చి తక్షణ సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నూతన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అందజేశారు. నివాళులర్పించినవారిలో ఉపసర్పంచ్ తోలు రవీందర్, 3వ వార్డుసభ్యులు మొగిల్ల ప్రేమలతబిక్కన్, 9వ వార్డుసభ్యులు యాచారపు అరవింద్‌గౌడ్, గ్రామస్థులు ఉన్నారు.